తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్

శుక్రవారం
3 ఏప్రిల్ 2026

Follow :




# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## సంక్షేమ పథకం ప్రతి అర్హుడికి చేరాలి : సీఎస్ రామకృష్ణారావు

- గ్రామ సమస్యలు నేరుగా పరిష్కారం
- 2047 విజన్‌తో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**
20047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మొదటగా వివిధ శాఖల అధికారుల పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు.

రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ పుస్తకాలు సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం - ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలైన ➤లోపలి పేజిలో

పోరాట యోధుడు పాపన్న నేటి

# యువతకు ఆదర్శం

- పాపన్న చరిత్ర పాఠ్య పుస్తకాలలో చేర్చాలి
- ఘనంగా చిలుకానగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి



**ఉప్పల్, ఏప్రిల్ 2 (జనం సాక్షి):**
చిలుకానగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 316వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీసీ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని డిమాండ్ చేశారు. పాపన్న గౌడ్ పోరాట చరిత్ర మరవలేనిదని, నేటి యువతకు ఆయన ఆదర్శమని పేర్కొన్నారు. బహుజన చక్రవర్తిగా పేరుగాంచిన పాపన్న గౌడ్ మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను ఏలిన మహా యోధుడని కొనియాడారు. కేవలం 12 మందితో ప్రారంభమైన ఆయన సైన్యం, తరువాత 12,000 మంది సైన్యంగా విస్తరించి బహుజన రాజ్యాన్ని స్థాపించిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. తెలంగాణ వీరత్వానికి పాపన్న గౌడ్ ప్రతీక అని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్క బహుజన బిడ్డ తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాలని, ఆయన స్ఫూర్తితో దళిత-బహుజనులు అభివృద్ధి సాధించాలన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్
- మండల వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై గ్రామ సభలు

➤లోపలి పేజిలో

## కొందుర్గులో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభ

- 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమం
- సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ అధ్యక్షత
- ప్రత్యేక అధికారి రియాజ్ ముఖ్య అతిథి
- పారిశుధ్యం, తాగునీరు, వైద్యం ప్రాధాన్యత
- ఇందిరమ్మ ఇళ్లు, కాలుష్య సమస్యలు చర్చ
- ప్రజల సమస్యలకు అధికారుల హామీ




➤లోపలి పేజిలో



స్వశక్తితోనే యువత విజయ శిఖరాలు

# అధిరోహించాలి

- మాజీ మేయర్ శాంతి, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్
- గబ్బిలాలపేటలో ఘనంగా వాటర్ ప్లాంట్ ప్రారంభం

**జవహర్ నగర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):**
యువత ఇతరులపై ఆధారపడకుండా స్వశక్తి, స్వయం ఉపాధి ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జవహర్ నగర్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా సూచించారు.గురువారం గబ్బిలాలపేటలో శాగా వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ➤లోపలి పేజిలో

ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో

# ప్రజల భరోసా

గ్రామాలు సత్యసామలంగా మార్చాలి : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

- సంక్షేమ పథకాలు గ్రామాలకు చేరాలి
- మహాలక్ష్మి, గృహజ్యోతి హామీలు నెరవేర్చాం
- విలేజ్ ల్యాండ్ రీసర్వే ప్రారంభం
- కలెక్టర్ దీపక్ తివారి స్పందన, సహకారం కోరిక

**మోమిన్‌పేట, ఏప్రిల్ 2 (జనం సాక్షి):**
99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మోమిన్‌పేట మండలం బూర్గుపల్లి, అమ్రాది కలాన్ గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు గ్రామాల్లోని ప్రజలకు అందాలనే లక్ష్యంతో ➤లోపలి పేజిలో



## ప్రభుత్వ కార్యాలయాల మధ్యలో ప్రమాదకరంగా మారిన బోరుబావి



**బొంరాస్ పేట,(జనంసాక్షి):** మండల కేంద్రం లోని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో బోరు బావి ప్రమాదకరంగా మారింది.త్రాగునీటి అవస రాల కోసం వేసిన బోరుబావికి ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో నూరేళ్ల బెట్టి ప్రమా దం పొంచి ఉంది.వివరాల్లోకి వెళితే ఉపాధి హామీ కార్యాలయం ముందు ప్రమాదకరంగా మారిన బోరుబావికి ప్రమాదాలు జరగ కముందే రక్షణ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు
### యజమానులు వెంటనే తీసుకెళ్లాలి



**ఉప్పల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడిన కేసులకు సంబంధించిన వాహనాలను ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిల్వ ఉంచినట్లు సీఐ జి. నాగరాజు తెలిపారు. ఆయా వాహనాల యజమానులు వెంటనే చలానాలు చెల్లించి తమ వాహనాలను తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ పలువురు యజమానులు స్పందించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఇది చివరి అవకాశం అని హెచ్చరిస్తూ, ఇకముందు కూడా నిర్లక్ష్యం కొనసాగితే సంబంధిత వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో ప్రత్యేక పూజలు



**ఉప్పల ఏప్రిల్ 02 (జనంసాక్షి):** హనుమాన్ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గంలో భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ హబ్సిగూడలోనున్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజలలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి గారు పాల్గొని, ఆంజనేయ స్వామి కటాక్షం ప్రజలందరిపై ఉండవలెనని ప్రార్థించారు. అదేవిధంగా, ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు నియోజకవర్గ పరిధిలోని పలు హనుమాన్ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – “శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. ఈ పర్వదినం మనలో ధైర్యం, నిబద్ధత, వినయాన్ని పెంపొందిస్తుంది. హనుమాన్ జయంతిని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి” అని పేర్కొన్నారు. అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ విజయాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భిన్నత్వంలో ఏకత్వం - మాదకద్రవ్యాల నిరోధంపై విద్యార్థుల్లో చైతన్యం

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోహెడలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**అబ్దుల్లాపూర్మెట్,(జనంసాక్షి):** విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, సామరస్య భావనతో పాటు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తత పెంపొందించేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోహెడలో “భిన్నత్వంలో ఏకత్వం”, “మాదకద్రవ్యాల నిరోధం” అంశాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల సమావేశ మందిరంలో జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి బాయి అధ్యక్షత వహించగా, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం ఉపాధ్యక్షులు మీలా విజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు “భిన్నత్వంలో ఏకత్వం” అంశంపై ప్రసంగాలు, గేయాలు, పాటలు అందించి దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రతిబింబించారు. ఎనిమిదో, తొమ్మిదో తరగతి విద్యార్థినులు ప్రదర్శించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భిన్న కులాలు, మతాలు, భాషలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ భారతీయత మనందరినీ ఒకే బంధంతో కలుపుతుందని వారు హృద్యంగా చాటి చెప్పారు.అదే కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిరోధంపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు వ్యక్తి, కుటుంబం, సమాజంపై చూపే ప్రభావాన్ని విద్యార్థులు పాటలు, ప్రసంగాలు, స్కిట్‌ల ద్వారా వివరించారు. ఈ ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేసేలా ఉండి, మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తత అవసరాన్ని స్పష్టంగా తెలియజేశాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి బాయి మాట్లాడుతూ,“విద్యార్థి దశ జీవిత నిర్మాణానికి అత్యంత కీలకం. ఈ వయసులో చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చదువు, క్రమశిక్షణ, మంచి లక్ష్యాల వైపు దృష్టి సారించాలి” అని సూచించారు. మీలా విజయ్ కుమార్ మాట్లాడు తూ,“భిన్నత్వమే భారతదేశపు మహత్తు, ఏకత్వమే దేశ బలం. పరస్పర గౌరవం, సహనం, సౌభ్రాతృత్వం పెరిగితే సమాజంలో సమైక్యత బలపడుతుంది. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, మంచి ఆలోచనలతో ముందుకు సాగాలి” అని పేర్కొన్నారు.విద్యార్థులు వేదికపై ప్రదర్శించిన ప్రతిభ, ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరి, లక్ష్మణ్, జగదీశ్వ ర్‌చారి, కొండయ్య, అక్బర్ ఉపాధ్యాయు లు, బి.ఎడ్. శిక్షణార్థులు పాల్గొన్నారు. చివరగా, ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, మాదకద్రవ్యాల నిరోధం, ఆరోగ్యకర జీవనశైలి, సామాజిక బాధ్యత వంటి అంశాలపై చైతన్యం కల్పించిన సార్థక కార్యక్రమంగా నిలిచింది.

## గ్రామ ప్రజలు...హనుమాన్ భక్తుల శ్రేయస్సు కోసం దారి

### గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు





**తాండూరు ఎప్రిల్ 2(జనంసాక్షి):** గ్రామ ప్రజలు మరియు రైతులు,హనుమాన్ భక్తుల శ్రేయస్సు కోసం దారి ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు పేర్కొన్నారు.గురువారం హనుమాన్ జయంతి పురస్కరించుకుని యాలాల మండలం దేవనూర్ గ్రామ సమీపంలోని అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువు తీరిన ధర్మపురం హనుమాన్ మందిరానికి వేల్లే భక్తుల సౌకర్యార్థం జేసిబి సహాయంతో ఆలయంనుంచి గ్రామం వరకు దారిపోడుగున ఉన్న ముల్లకంచెలు తొలగింపచేసే మట్టితో రోడ్డు ఏర్పాటు చేశారు.దీంతో ఆలయానికి వేల్లే భక్తులకు ఇబ్బందులు తోలగిపోయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు మాట్లాడుతూ దేవనూర్ నుండి ధర్మపురం హనుమాన్ మందిరానికి వేల్లేందు ఇబ్బందులు ఉన్నాయని గ్రామ ప్రజల కోరిక మేరకు రోడ్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామం నుండి రైతు పొలాల్లోకి వెళ్లేందుకు ఈ రోడ్డు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గత 20 సంవత్సరానుంచి అబివృద్ధి కి నోచుకోలేదని గుర్తుచేశారు. గ్రామ ప్రజాప్రతినిధులు , ప్రజల సహాయ సహకారాలతో అభివృద్ధి పరుస్తామని వెల్లడించారు.దీంతో హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హనుమాన్ జీఆశీస్సులు నిరంతరం గ్రామ ప్రజలపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్కా మాధవి మల్లేశం ,మజి సర్పంచ్ శంకర్ నాయక్, ఎయంసి డైరెక్టర్ మంత్రి వెంకటయ్య, వార్డు మెంబర్లు నాయకులు మెట్లు కృష్ణ, కిరణ్ కుమార్,బోయిన్ రామయ్య, మౌలాలి, మాలకృష్ణ, జావిద్, మైలారం పకీరప్ప, గుడ్ల సుభాష్, బోయిని యాదప్ప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా అనాజ్‌పూర్ గ్రామ సభ నిర్వహణ



**అబ్దుల్లాపూర్మెట్,(జనంసాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజ్‌పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి ప్రభుత్వ పథకాలపై సమగ్ర చర్చ నిర్వహించారు. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తూ, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలను గుర్తించి, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సూచనలు స్వీకరించారు. అలాగే, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పెంపు కోసం ప్రజలతో నేరుగా చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఆర్వో సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీమతి రాచపాక నవనీత మహేష్, ఉప సర్పంచ్ ఏళ్ల నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు నాతి స్వప్న శ్రీనివాస్ గౌడ్, కావలి వెంకటేష్ ముదిరాజ్, గువ్వల భరత్ కుమార్, ఏర్పుల సంధ్య బాలరాజ్, గుజ్జ రాంరెడ్డి, చిలుక యాదిరెడ్డి, ఎర్కలి బాలకృష్ణ గౌడ్, ఎల్కపల్లి సింధు మహేష్, రాగని అరవింద్ తదితరులు పాల్గొన్నారు.అలాగే పంచాయితీ కార్యదర్శి సూరిబాబు, వివిధ విభాగాల అధికారులు , గ్రామ పెద్దలు కూడా ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో....ప్రజల జీవితాల్లో వెలుగులు

- ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమ,అభివృద్ధి
- సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రజల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఏప్రిల్ 2(జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంటే కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ స్పష్టమైన మార్పు తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందనిఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక - 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గౌతపూర్ గ్రామంలో సర్పంచ్ జన్నె సుజన అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభ కు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వంలో రెండు సంవత్సరాల మూడు నెలలో ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫథకాల నివేదికను గ్రామ సభలో వివరించిన ఆయా శాఖల అధికారులు. అనంతరం గ్రామ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించాలని, ప్రజలకు మరింతగా సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి మార్చి 9 నుండి జూన్ 02 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- అనే పేరుతో 99 రోజుల కార్యక్రమాన్నికి స్వీకరించటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఉద్యమంలా కొనసాగుతుందని చెప్పటానికి సంతోషిస్తున్నాను. ఊరు వాడ నుండి రాష్ట్రస్థాయి సెక్రటేరియట్ వరకు ప్రతి అధికారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత, అభివృద్ధిలపై పక్కా ప్రణాళిక రూపకల్పన, పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, ప్రజల అవసరాలను గుర్తించడం వాటిని పరిష్కరించడం శరవేగంగా జరుగుతుందని నేను భావిస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణం గా సంక్షేమ,అభివృద్ధి రెండు కూడా జోడెద్దుల వలె తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని చెప్పడానికి గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు.ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 290 కోట్ల మంది మహిళలు ప్రయాణించి, పదివేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 500 కే సబ్సిడీపైగ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారిక పై వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ఇలా ఏ సంక్షేమ పథకం తీసుకున్న ప్రజల ఆనందమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.అదేవిధంగా మన తాండూర్ నియోజవర్గంలో రవాణా,విద్య, ఉపాధి అవకా శాలు మెరుగుపడడమే ధ్యేయంగా ఎమ్మెల్యేగా నేను, గ్రామ స్థాయి మా సర్పంచ్ లు, కౌన్సిలర్స్ అందరూ సేవలందించడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో ఏసీయుటి హర్ష్ సుధీర్ చౌదరి, ఆర్డీవో అనిత , మండల స్పెషల్ ఆఫీసర్ సత్తార్ , ఎయంసి చైర్మన్ నర్సింలు, మండల పార్టీ ప్రెసిడెంట్ నాగప్పతో పాటు అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందించే విధంగా కృషి చేస్తాం

సర్పంచ్ కొన్నింటి సుశీల



**మోమిన్ పేట ఏప్రిల్ 02 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందించే విధంగా కృషి చేస్తామని స్థానిక సర్పంచ్ కొన్నింటి సుశీల పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని మేక వనం పల్లి గ్రామపంచాయతీ ఆవరణ లో పంచాయతీ కార్యదర్శి సుగుణ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధం ఆర్థిక స్థితి వృద్ధి తాగునీరు ఘన వ్యర్థాల నిర్వహణ మహాత్మా గాంధీ ఎన్ఆర్ఈజీఎస్ వర్కాకాల సన్నాహక పని ప్రణాళిక బద్ధంగా పలు సమస్యల పైన గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్లు రానివాళ్లు సభ దృష్టికి తెచ్చారు సర్పంచ్ కొనింటి సుశీల స్పందించి అర్హులైన వారికి రాజకీయాల కతీతంగా త్వరలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి లక్ష్మి వార్డ్ సభ్యులు గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో... ప్రగతి పాట

- ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- 24వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి



**తాండూరు ఏప్రిల్ 2(జనంసాక్షి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 24వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం తాండూర్ పట్టణంలోని 24 వ వార్డులో కౌన్సిలర్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి. మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి వార్డు సభ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. .ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కావలి సంతోష్ మాట్లాడుతూ గత పాలకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు ప్రజలు స్థానిక నాయకులు జోసఫ్, అజయ్ , వెంకటేష్ పాల్గొన్నారు.

## మత సమరస్యానికి ప్రతీకగా జయప్రకాశ్ కాలనీ



**అబ్దుల్లాపూర్మెట్ (జనంసాక్షి):** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే విశిష్ట సంఘటన జయప్రకాశ్ కాలనీలో చోటుచేసుకుంది. కాలనీలోని అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో మత భేదాలు పక్కనబెట్టి అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.హిందూ, ముస్లిం సహా వివిధ మతాలకు చెందిన కాలనీ వాసులు కలిసికట్టుగా పాల్గొని విగ్రహ ప్రతిష్ఠను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పరస్పర గౌరవం, సహకారం స్పష్టంగా కనబడింది. కార్యక్రమం ద్వారా సామాజిక ఐక్యతకు ఆదర్శంగా నిలిచినట్టు స్థానికులు పేర్కొన్నారు.జయప్రకాశ్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు ఎస్.కె లాల్ మహమ్మద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు కార్యక్రమ నిర్వాహకులు,గుడినిర్మాణదాత సూర్ని సురేష్ వర్మని సన్మానించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె చిన్న జహంగీర్, రాళ్ల బండి భాస్కరాచారి, బొడ్డు పల్లి శ్రీనివాస్ చారి, పొలిమేర కొండారెడ్డి, నరమండ్ల రాము, గోపగోని శ్రీనివాస్, గంగాధరి వెంకన్న, కేమ పురుషోత్తం, గజం సురేష్, ఎస్.కె రఫిక్, ఎస్.కె ఖలీల్, ఎస్.కె మహమూద్, ఆదిమూలం రాఘవేంద్ర చారి, ఎస్.కె ఫయాజ్, ఎస్.కె ఇస్మాయిల్, ఎస్.కె సర్వర్, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాట్లాడుతూ కాలనీలో ఈ విధమైన మత సామరస్య వాతావరణం ఎప్పటికీ కొనసాగాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.



## బీవీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు (జనంసాక్షి):** బీవీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడు (జగన్నాథ్ సింగ్) కుటుంబానికి డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. గురువారంతాండూరు పట్టణం 20వ వార్డు గాంధీనగర్ కు చెందిన యువకుడు జగన్నాథ్ సింగ్ అకాల మరణం చెందారు. విషయాన్ని వార్డ్ కౌన్సిలర్ రావులపల్లి సంతోష్ కుమార్ గౌడ్ డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి యొక్క అంత్యక్రియలకు బీవీజీ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వినోద్ కుమార్ జైన్, మ్యాదర రవి,ఆర్తి ,శివాజీ మామ, శ్రీకాంత్ రెడ్డి అఖిల్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి రాజకీయాలక అతీతంగా నిధులు విడుదల చేయాలి

మోరంగపల్లి గ్రామ సర్పంచ్ ఎస్ అరుణ బుచ్చయ్య

**మోమిన్ పేట (జనంసాక్షి):** రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి అధికార యంత్రాంగం నిధులు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరిం చాలని మోరంగపల్లి గ్రామ సర్పంచ్ ఎస్ అరుణ బుచ్చయ్య పేర్కొన్నారు గురువారం పంచాయతీ కార్యదర్శి రాణి ఉపసర్పంచ్ బాల్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి కోసం అధికారులు అధికార పార్టీ నాయకులు నిధులు కేటాయించడం లేదని రాజకీ యాల కతీతంగా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆమె సూచిం చారు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని లబ్ధిదారులు చాలామంది ఉన్నారని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మావయ్య ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ మండల వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రిక వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ల బదిలీలు

**ఉప్పల్ (జనంసాక్షి):** ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లు బదిలీ అయ్యారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి. మల్లేష్‌ను కుషాయిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ చేయగా, ఆర్. బాబ్యానాయక్‌ను కార్ఖానా పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్‌గా నియమించారు. ఇక ఇక్కడ విధులు నిర్వహిం చిన బి.రాజువర్మను సైబర్ క్రైమ్ విభాగానికి బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో బదిలీ అయిన ఇన్స్పెక్టర్లకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎస్సైలు, సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ‘పార్టీ విత్ ఎస్ఆర్‌కే’ ప్రచారం

**ఖైరతాబాద్, (జనంసాక్షి) :** సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తన తాజా ‘1 మిలియన్ ఫాంట సీస్’ ప్రచారాన్ని సామాన్యమైన హోర్డింగ్ నుండి లైవ్ పార్టీకి మార్చిన ఒక గొప్ప, ప్రదర్శన ఆధారిత అవుట్ ఆఫ్ హోమ్(ఓఓహెచ్) యాక్టివేషన్ ద్వారా విడుదల చేసిందని ఐటిసి లి బిస్కెట్స్, ఫుడ్స్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ హెడ్ సూరజ్ కథూరియా నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వేడుక కు విచ్చేసిన వేలకొలదీ వారిని ఆకట్టుకుంటూ, ఈ ఇన్‌స్టలేషన్ సంప్రదాయిక బిల్ బోర్డ్ ఫార్మాట్ ను పునః రూపకల్ప చేసిందని అన్నారు. దానిని ఒక లైవ్ వినోద అనుభవముగా మార్చిందని, ఈ ప్రారం భంలో తాను లక్షలాది మంది ఫాంటసీలను నెరవే ర్చుటకు వస్తున్నానని ప్రకటిస్తున్నా షారుఖ్ ఖాన్ వీడియోతో అకస్మాత్తుగా సజీవంగామరిన భారీ డార్క్ ఫాంటసీ హోర్డింగ్ అందరిని ఆకట్టుకు ఒదని తెలిపారు. క్షణాలలోనే, సంగీతం, కాన్ఫెట్టి పేలుళ్ళు , చూడటానికి, రికార్డ్ చేసుకోవటానికి, ఆనందించ టానికి నిలబడిన జనాలతో ఆ చోటు అప్పటిక ప్పుడు ఒక పార్టీగా మారిపోయిందని తెలిపారు. వాళ్ళు ‘పార్టీ విత్ ఎస్ఆర్‌కే’ ఫాంటసీని 40 మంది అదృష్టవంతులైన వినియోగదారులకు నెరవేరు స్తారని ఈ ప్రచారం వెల్లడించినట్లు తెలిపారు. ఒక బిల్ బోర్డ్ పైనే హోస్ట్ చేయబడిన మొట్ట మొదటి పార్టీగా ఏర్పాటు చేయబడినట్లు చెప్పారు. ఈ సెటప్ అవుట్ డోర్ మీడియా, లైవ్ అనుభవాల మధ్య చిన్న గీతను చెరిపేసిన ఒక వేడుకలో భాగం అయ్యే అవకాశం ఫ్యాన్స్ కు ఇచ్చిందన్నారు. సంప్ర దాయికంగా అవుట్ డోర్ మీడియా కొంత దూరం నుండి చూడటానికి రూపొందించ బడిందని అన్నా రు. ఈ యాక్టివేషన్ తో ఒక హోర్డింగ్ ను ప్రజలు పాల్గొని వేడుక జరుపుకునే ఒక అరుదైన అనుభ వంగా మార్చి దాని సరిహద్దులను చెరిపేయాలని తాము అనుకు న్నామని తెలిపారు.

‘పార్టీ విత్ ఎస్ఆర్‌కే’ వేడుక ప్రచారాన్ని ఉద్దేశించబడిన విస్తృ తమైన అనుభ వాలలోకి తొంగి చూసేదిగా రూపొం దించ బడిం దన్నారు. సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ‘1 మిలి యన్ ఫాంటసీస్ క్యాంపెయిన్’ యొక్క విస్తర ణగా భావించబడిన ఈ యాక్టివేషన్ నుండి అత్యు న్నత ప్రతిఫలం ఆశించబడుతోందని అన్నారు. షా రుఖ్ ఖాన్ తో సంబరం జరుపుకొని పార్టీ చేసుకు నేందు కు జీవితంలో ఒకసారివచ్చే అవకాశం చెప్పారు.

### కంటి సంరక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ సమతవెంకట్ రెడ్డి



**చేవెళ్ల, (జనంసాక్షి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పుష్పగిరి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి సంరక్షణ కేంద్రాన్ని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్ కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింహులు కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. కంటి సంరక్షణ కేంద్రంలో నాణ్యమైన కంటి సంరక్షణ సేవలు, కంటికి సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (జనంసాక్షి):** బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె వివేకానంద అన్నారు. గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని సుభాష్ నగర్ డివిజన్ తెలుగు తల్లి నగర్ లో నిర్వహించిన సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేపీ వివేకానంద గౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య మహాముని సంఘం అధ్యక్షులు ఎమ్మెస్ గౌడ్, సభ్యులు రాజు గౌడ్, రమణ, జి హెచ్ రాజు, పవన్, వెంకటేష్, సుబ్బారావు, కరాటే శ్రీను, శ్రీను, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీనారాయణ, సత్యనారాయణ గౌడ్, పాల్గొన్నారు.

### గండిపేట్‌లో విషాదం నీటి సంప్‌లో పడి 8 నెలల శిశువు మృతి



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని నార్సింగి పోలీస్ స్టేషన్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా గండిపేట్ గ్రామంలో 8 నెలల పసికందు ప్రమాదవశాత్తు నీటి సంప్‌లో పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. తేజస్ శ్రీకాంత్ జాధవ్ (22), కూలీ, గండిపేట్ గ్రామ నివాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు పనులకు వెళ్లగా, ఇంట్లో ఉన్న తల్లి రాధిక బిడ్డ సౌరభ్ జాధవ్‌ను పక్కన పెట్టుకుని నిద్రపోయింది. ఇదిలా ఉండగా, ఇంటి వద్ద ఉన్న నీటి సంప్ మూత తెరిచి ఉండటంతో బిడ్డ అందులో పడిపోయినట్లు గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులు బిడ్డను బయటకు తీసి ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతు చెందినట్టు ప్రకటించారు. ఈ ఘటనలో ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదుదారు తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిన మృతిగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ నిర్వహించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.కేసును దర్యాప్తు చేపడుతున్నారు.

### బొంపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**దోమ (జనంసాక్షి):** దోమ మండలంలోని బొంపల్లి గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో ఆలయ అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు. అనంతరం సాయంత్రం పుర విధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమంతుడు బలానికి, సాటిలేని భక్తికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని కొనియాడారు. శ్రీరాముని చరణాల సేవకుడైన హనుమంతుడి ఆధ్యాత్మిక శక్తి మన అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ హనుమాన్ భక్తులు గుడిసె రాములు, మడుగు వెంకటయ్య, చంద్రకంటి శ్రీనివాస్, నాగేష్, యాదయ్య, నర్సిములు, బాలుసంజు, మధు, చారి, చాకలి చరణ్, పాల్గొన్నారు.

### ఘనంగా తిరుపతిలో ప్రారంభమైన కోర్ట్ యార్డ్ బై మారియట్




**ఖైరతాబాద్, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** మారియట్ బోన్వాయ్ యొక్క 30కి పైగా అసాధారణమైన హోటల్ బ్రాండ్ల పోర్ట్ పోలియోలో భాగమైన కోర్ట్యర్డ్ బై మారియట్, భారత దేశంలోని అత్యంత రద్దీగా ఉండే పుణ్యక్షేత్రాలలో ఒకటైన తిరుపతిలో తమ బ్రాండ్ యొక్క సహజమైన ఆతిథ్యాన్ని అందిస్తూ కోర్ట్ యార్డ్ బై మారియట్ తిరుపతిని ప్రారంభించి నట్లు మారియట్ ఇంటర్నేషనల్, సౌత్ ఏషియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ అండికాట్ గురువా రం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పే ర్కొన్నారు. తిరుపతి నూతన బ్రాంచ్ జనరల్ మేనే జర్ సమతా దండే చంద్ తోకలసి ఆయన మాట్లా డుతూ 130 గదులు గల ఈ హోటల్లో ప్రతి అతిథి కి అనుగుణంగా వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. గదులు, సూట్లు స్థలాన్ని, సహజ కాంతిని గరిష్టంగా ఉపయోగించుకునేలా రూపొం దించ బడ్డాయని తెలిపారు.

### రాజేంద్రనగర్‌లో నీటి సమస్యపై అధికారులకు వినతి



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** రాజేంద్ర సర్కిల్ వీకర్ సెక్షన్, పీరం చెరువు కాలనీ లలో త్రాగునీటి సమస్యపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ళ నాగరాజు అధికారులను కోరారు. గురువారం రాజేంద్ర సర్కిల్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి జనరల్ మేనేజర్ సాయి విజయలక్ష్మిని స్థానికులతో కలిసి ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యలను వివరించారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో వారం రోజులకు ఒకసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతుండగా, పీరంచెరు వంటి ప్రాంతాల్లో 10 రోజులకు ఒకసారి మాత్ర మే నీళ్లు వస్తున్నాయని, అదనంగా నీళ్లు నిర్దిష్ట సమయానికి కాకుండా రాత్రి 2,3 గంటల సమయంలో సరఫరా పై ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఇలా ంటి పరిస్థితి ఉండగా, ఏప్రిల్ చివరి మే నెలలో సమస్య మరింత తీవ్రం అవు తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యంగా బోర్లు లేని వీకర్ సెక్షన్స్, పాత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక వాటర్ ట్యాంకర్ల అధికధరలు, డ్రైవర్ల రాష్ డ్రైవింగ్ కూడా సమస్యగా మారిం ది. సరైన నీటి సరఫరా లేకపోయినా బిల్లులు మాత్రం పూర్తిగా వసూలు చేస్తు న్నారని విమర్శించారు.ఈ నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకొని క్రమబ ద్ధమై న నీటి సరఫరా కల్పించాలని స్థానిక ప్రజలతో కలిసి అధికారులను కోరారు.

### ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**దోమ (జనంసాక్షి):** దోమ మండలంలోని మోత్కూర్ గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ హనుమాన్ దేవాలయంలో ఆలయ అర్చకులు జంగం మాణిక్యం పంతులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమంతుడు బలానికి, సాటిలేని భక్తికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని కొనియాడారు. శ్రీరాముని చరణాల సేవకుడైన హనుమంతుడి ఆధ్యాత్మిక శక్తి మన అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్, వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ దనేశ్వర్, అడ్వకేట్ ఇంద్రసేన్, ముదిరాజ్ సంగం అధ్యక్షులు కొత్తపేట రాఘవేందర్, వార్డు మెంబర్ చెన్నయ్య గాయత్రి, పిఏసిఎస్ డైరెక్టర్ బ్యాగరి శ్రీనివాస్ , రాఘవేందర్ రెడ్డి, సండి కృష్ణయ్య, ఈశ్వయ్య, నరేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు కొందరు వాడు కాదు

- మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కరపత్రం విడుదల



**మొయినాబాద్, (జనంసాక్షి) :** బడుగు బలహీన వ ర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అని కొందరు వాడు కాదు అని మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగురాజు ముదిరాజు అన్నారు గురువారం నాడు మొయి నాబాద్ మండల మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ బేగరి రాజు సజ్జన్ పల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోడిజుట్టు శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మహనీయు లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావి ష్కరణ మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వాళ్ళు ఈరోజు వ్యవస్థ నడుస్తుందని అన్నారు రాజ్యాంగం వల్లే మేము ప్రజా ప్రతినిధులం అయ్యామని అలాంటి బాబాసాహెబ్ ను ఒక వర్గానికి ఒక కులానికి ముద్ర వేయొద్దని ఆయన అన్నారు గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు రిజర్వేషన్లు కల్పించి బీసీలను అగ్రస్థానం లో ఉంచారని సంతోషం వ్యక్తం చేశారు ఇతర దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం లౌకిక, ప్రజాస్వామ్య , స్వామియవాద, గణతంత్ర రాజ్యాంగం గొప్పదని వారు కొనియాడారు ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చదువుల రామచందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పీడిత ప్రజల కోసం మహనీయులు చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శం వారి ఆశయాల కోసం యువత పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు ఏప్రిల్ మాసం మహనీయుల మాసం మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నయ్య యాదవ్, డాక్టర్ బొంపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో సాంప్రదాయ దినోత్సవం



**మొయినాబాద్, (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్‌లోని చైతన్య డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయం విద్యార్థులు గురువారం "సాంప్రదాయ దినోత్సవం"ను అత్యంత ఉత్సాహంతో, సాంస్కృతిక స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. భారతదేశంలోని విభిన్న సంస్కృతులు, ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే రంగురంగుల సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు క్యాంపస్‌కు హాజరవడంతో ప్రాంగణం కళకళలాడింది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, నృత్య ప్రదర్శనలు భారతీయ సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైతన్య డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయ ఫౌండర్ ఒ ఛాన్సలర్ డాక్టర్ సి.హెచ్. పురుషోత్తం రెడ్డి గారు మాట్లాడుతూ, "ఈ వేడుకలు విద్యార్థుల్లో తమ సంప్రదాయాల పట్ల గాఢమైన గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పుతున్నాయి. ఈ కార్యక్రమం విద్యార్థులకు మరపురాని అనుభవాన్ని అందించడంతో పాటు, వారి మూలాలతో మరింత అనుబంధాన్ని పెంపొందిస్తుంది" అని తెలిపారు. అనంతరం డైరెక్టర్ ఒ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. సాత్విక రెడ్డి గారు మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో సాంప్రదాయ విలువలను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. శంకర్ లింగం, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. రవీందర్, డీన్స్ ఎ. రాజు, ఎస్. కవిత, సి.హెచ్. ప్రత్యూష రెడ్డి, పి. సుగంధ దేవి, క్రిస్టోఫర్, ఎం. జగదీశ్వర్, జి. కుమారస్వామి, సి.హెచ్. సునీత, డి. దేవ్ కుమార్, పలు విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

## ఘనంగా నిర్వహణ

### ఏప్రిల్ 3న దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి (ఎఫ్.ఏ.సి) ఆర్.ఎస్. చంద్రావతి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీ రాణి పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఇదే క్రమంలో ఏప్రిల్ 3న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, కురుమ సంఘాల ప్రతినిధులు, వివిధ కులాల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**కాప్రా , ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి చేయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ ఎంఆర్ఆర్ కాలనీలో స్వంత నిధులతో డ్రైనేజీ పనులకు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని ఎలాంటి సమస్య ఉన్నతల దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంటాక్ట్ కు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కాలనీ అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి , లక్ష్మారెడ్డి , శివ రామ్ రెడ్డి, శ్రీనివాస్ , మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,గోపాల్ భాస్కర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం

- సర్పంచ్ సి.హెచ్ శేఖర్...
- ప్రజలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించడం
- ప్రజలకు పారదర్శకత,జవాబుదారీతనం కల్పించడం



**శంకర్ పల్లి, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మోకిలా గ్రామపంచాయతీ నందు గ్రామసభను సర్పంచ్ సిహెచ్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు భరోసా,ఇందిరమ్మఇండ్లు,గృహజ్యోతి, సన్న రకం వారి బోనస్, చేయూత, కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్, మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ, పెన్షన్లు, రేషన్ కార్డుల సమస్యలు కొత్త దరఖాస్తులు మరియు గ్రామ పరిశుభ్రత తాగునీటి సౌకర్యాలు ఇతర మౌలిక వసతులు కల్పించటమే ముఖ్య ఉద్దేశంగా గ్రామ సభ జరిగింది. అనంతరం అర్హులైన లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించగా, గ్రామ ప్రజలు తెలియజేసిన సమస్యలు కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా పూర్తిస్థాయిలో కల్పించాలని ప్రజలు కోరడమైంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేష్ బాబు, ఎంపీడీవో వెంకయ్య, పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, మరియు వ్యవసాయ, అంగన్వాడి, గ్రామరెవెన్యూ,మహిళా సంఘాల ప్రతినిధులు, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ తో పాటు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు ఉన్నత శిఖరాలు అందుకోవాలి

## ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్



**శామీర్ పేట్, ఏప్రిల్ 4(జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల శామీర్ పేట్ లో ఘనంగా మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ.. డిగ్రీ పూర్తి చేసుకొని వెళుతున్నటువంటి ఫైనల్ ఇయర్ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించి కాలేజీ పేరును, వారి యొక్క తల్లి దండ్రుల పేరుని నిలబెట్టాలని అదేవిధంగా ఎక్కడికెళ్ళినా మన కాలేజ్ పేరుని గొప్ప స్థానం లో నిలబెట్టాలని మార్గ నిర్దేశం చేశారు. అదే విధంగా ఫస్ట్ ఇయర్ అండ్ సెకండ్ ఇయర్ స్టూడెంట్స్ ఆట పాటలతో అలరించారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులు వారి యొక్క భావాలను ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థులతో పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డాక్టర్ స్రవంతి, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ ఎం.గీత,కల్చరల్ కోఆర్డినేటర్ ధనవేణి, అంతుల్ అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఐదు రూపాయలు కొట్టు 20 లీటర్ల వాటర్ పట్టు

**మొయినాబాద్, (జనంసాక్షి):** త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా నూతన విధానాన్ని ఆలోచించి నిత్యం గ్రామ ప్రజలకు త్రాగునీటి సరఫరా కోసం నూతన విధానం కాయిన్ బాక్స్ , కార్డు సిస్టన్ని గ్రామ ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి మరియు వార్డు సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాకారం గ్రామ ప్రజలందరూ నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని 20 లీటర్ల త్రాగునీటి బాటిల్ ని కేవలం ఐదు రూపాయలకే అందించడం జరుగుతుందని దీనికి సంబంధించి గ్రామ ప్రజలు ఐదు రూపాయల కాయిన్ బాక్స్ లో వేస్తే వారికి 20 లీటర్ల వాటర్ ఆటోమేటిక్ గా తమ వాటర్ బాటిల్ లో వాటర్ వస్తాయని వారు తెలిపారు. ఈ యొక్క నూతన విధానాన్ని ప్రజలందరూ దృష్టిలో పెట్టుకొని ఈ వాటర్ ని వృధా చేయకుండా కాయిన్ బాక్స్ ద్వారా త్రాగునీరును తీసుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, బంధి అనిల్ కుమార్, కొండకళ్ళ రవి, దినేష్ రెడ్డి, మరియు నాయకులు పి .రాఘవరెడ్డి, కే శ్రీకాంత్, కే. మహేందర్, శ్రీకాంత్ గౌడ్, గజానంద్ రెడ్డి, విజయ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాప్రా మజిద్‌లో సీసీ కెమెరాల ప్రారంభం



**కాపుర ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** కాప్రా మజిద్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రాంతంలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజల భద్రత కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకులు బద్రుద్దిన్ మైనార్టీ నాయకులు తాజుద్దీన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త పథకాలు

- ప్రజా పాలన--ప్రజా ప్రణాళికతో సమస్యల పరిష్కారం
- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన పథకాలను ప్రవేశపెడుతూ ఆర్థిక చేయూత అందిస్తున్నదని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.ప్రజా పాలన--ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం ఆలియాబాదు, ఎల్లంపేట మున్సిపాలిటీల వార్డు సభలకు మున్సిపల్ ఛైర్మన్లు శిరీషరెడ్డి, శ్రీదేవి లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా, మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారత వంటి పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు.జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం (పాలు, రాగి జావ), ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ వంటి కొత్త పథకాలను ప్రభుత్వం అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించనున్నామని తెలిపారు. పథకాల లబ్ధిదారులు ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరడమే లక్ష్యమని స్పష్టం చేశారు. సభ ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి సందేశం వినిపించడం, అభివృద్ధి కార్యక్రమాల వీడియోలు ప్రదర్శించడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజల సమస్యలను విన్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, తహాసీల్దార్లు, నోడల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**బొంరాస్ పేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** మండల పరిధిలోని తుంకిమెట్ల ప్రధాన చౌరస్తాలో గురువారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొగులయ్య,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,నర్సింలు గౌడ్,వెంకట్ రాములు గౌడ్, ప్రకాశం గౌడ్,శేఖర్ గౌడ్,అశోక్ గౌఢ్,భీమయ్య గౌడ్,వెంకటయ్య గౌడ్,రవి గౌఢ్ శ్రీనివాస్ గౌడ్, రామచంద్ర రెడ్డి,ఆంజిల్ రెడ్డి, బసిరెడ్డి ,గౌని రాజు గౌడ్ ,మల్లేష్ గౌడ్, రమేష్ గౌడ్ ,అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**చేవెళ్ల, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రావులపల్లి గ్రామంలో సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అధ్యక్షతనలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను స్థానిక ప్రజల నుంచి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు రాని వారు అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు. మంచి నీటి సప్లై గురించి గ్రామ సమస్యల గురించి చర్చించడం జరిగింది. గ్రామ సభలో పెండింగ్లో ఉన్న అన్ని అంశాల గురించి ప్రస్తావించడం జరిగింది. అలాగే ప్రజల నుంచి వచ్చిన సమస్యలన్నిటిని తొందరగా పరిష్కరించాలని గ్రామ సెక్రెటరీకి తెలిపారు. అదేవిధంగా మన గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ కోసం స్థలం కేటాయించడం కోసం గ్రామ సభలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ల అనుష అంజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి లింగం, స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ ప్రతిభ, గ్రామస్థాయి అధికారులు, వార్డు సభ్యులు మోకిలా రమేష్, గోటూరి మల్లేశ్వరి, హనుమంతు, కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, గోటూరి కుమార్ గౌడ్, పట్లోళ్ల జైపాల్ రెడ్డి, షెరిల నరసింహులు, కుమ్మరి గోపాల్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉప సర్పంచ్ పట్లోళ్ల నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు పట్ల హనుమంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధు లు, రైతులు యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి

**పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** పేషంట్లు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తున్నందున వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం కూకట్పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ఉమాగౌరి తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు అంకితభావంతో సేవలు అందించాలని, ప్రతి సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. రోజుకు ఎంతమంది పేషంట్లు వస్తున్నారు, వారి వివరాలు రిజిస్ట్రర్లలో నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి మరమ్మత్తులు, మౌలిక సదుపాయాలు, డెలివరీ టీమ్స్ అవసరాలపై ప్రతిపాదనలు పంపాలని సూచించారు. శానిటేషన్ సిబ్బందితో సమన్వయం చేసుకుని ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.మందుల గదిని పరిశీలించిన కలెక్టర్ గడువు ముగిసిన మందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

## సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయం

**భాజపా పట్టణ అత్తెల్లి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల, (జనంసాక్షి):** బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అతెల్లి అనంతరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన 316వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలోని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటితరం ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో... డాక్టర్ వైభవ్ రెడ్డి, శంకర్ గౌడ్, పార్టీ నాయకులు చాకలి శ్రీను, మధుకర్ రెడ్డి, గణేష్, అశోక్, నాగరాజు, జంగయ్య తదితరులు ఉన్నారు.

## మరిచెట్టు సర్కిల్ వద్ద చలివేంద్రం ప్రారంభం



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు పై శ్రీ శ్రీ గురు విశ్వ స్ఫూర్తి ని హర్షించదగ్గ విషయమని మణికొండ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మణికొండ డివిజన్‌లోని మరిచెట్టు సర్కిల్ వద్ద చలివేంద్రాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విశ్వ స్ఫూర్తి సభ్యులు బి. రవికాంత్ రెడ్డి, సి. బీరప్ప, కేశిరాంరెడ్డి, జి. వినోద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్ఫూర్తి కుటుంబం తెలంగాణ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ శ్రీధర్, మణికొండ జోనల్ కోఆర్డినేషన్ మెంబర్ స్రవంతి, సభ్యులు బిందు, పద్మ, లక్ష్మీ దుర్గ, చక్రవర్తి, భాస్కర్, శశి, కృష్ణారెడ్డి, జోగేష్, విక్రమ్ హాజరయ్యారు.

## స్వయం ఉపాధే స్వావలంబనకు దారి

**యువతకు శ్రీకాంత్ యాదవ్ పిలుపు**

**జవహర్ నగర్, (జనంసాక్షి):** స్వయం ఉపాధి ద్వారానే స్వావలంబన సాధ్యమని, స్వశక్తితో ఏదైనా సాధించగలమని జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ సీనియర్ రిపోర్టర్ మండల సురేందర్ అన్నారు. గురువారం గబ్బిలాలపేటలో వెంకటేష్ ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ముందుకు రావాలని సూచించారు. పేదలకు తక్కువ ధరకే శుద్ధమైన తాగునీరు అందించాలనే వెంకటేష్ ప్రయత్నాన్ని అభినందించారు. ప్లాంట్ నిర్వాహకుడు వెంకటేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటు ధరలో నీరు అందిస్తామని, దివ్యాంగులు, గర్భిణీలకు సగం ధరకే ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల నర్సింహా, పందిరి శ్రీనివాస్, కొన్నె శ్రీనివాస్, తూటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లా వినయ్, మాట్లా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు స్థానిక, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన పిఎసి చైర్మన్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణకు గురువారం రాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడిగాంధీ నేతృత్వంలో ప్రారంభించి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో భాగంగా చందానగర్ డివిజన్ పరిధి పిజెఆర్ స్టేడియం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన అరికెపూడి కోటి 70 లక్షల రూపాయలతో పిజెఆర్ ఇండోర్ స్టేడియం అంతర్గత పునరుద్ధరణ పనులను మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నే శ్రీనివాసరావు తదితరులతో కలిసి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే నినాదంతో 99 రోజుల అద్భుత కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని, వంద రోజులలోపు రాష్ట్రంలో నిర్మాణాత్మక అభివృద్ధిని చేపట్టేందుకు ఒక గొప్ప సంకల్పంతో ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగానే చందానగర్ డివిజన్ పరిధి పిజెఆర్ ఇండోర్ స్టేడియంలో అధికారికంగా కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ క్రమంలో స్టేడియంలో అంతర్గత అభివృద్ధి నిమిత్తం ఒక కోటి 70 లక్షల రూపాయలతో పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతగానో ప్రాధాన్యతను ఇస్తుందని, క్రీడాకారులకు తగిన సదుపాయాలు ఉన్నాయని, క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పుడూ తగిన ప్రోత్సాహాన్ని అందజేస్తూ జాతీయంగా, అంతర్జాతీయంగా తెలంగాణ క్రీడాకారులు రాణించడానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎనలేని కృషి జరుపుతుందన్నారు. నగరానికి గుండెకాయ లాంటి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గచ్చిబౌలి, పిజెఆర్ లాంటి స్టేడియాలు అందుబాటులో ఉన్నాయని, రెండు స్టేడియాలతోపాటు ఇతర ప్రాంతాలలో సైతం క్రీడాంశాలను అభివృద్ధి పరచడానికై తగిన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అరికపూడి భరోసాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,



కార్యకర్తలు, మహిళలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ డివిజన్ పరిధిలో**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం కొండాపూర్ డివిజన్ పరిధి మాధవ హిల్స్ కాలనీలో 95 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి పరచిన మెట్ల బావి పార్క్ ను రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలను, నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగానే 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' అనే ప్రత్యేక నినాదంతో 99 రోజుల కార్యాచరణను రూపొందించి గురువారం నుండి అధికారికంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధి మెట్ల బావి పార్కుకు ఎంతో పేరు ఉందని, దానికి మరింత శోభను తీసుకురావడానికి 95 లక్షల రూపాయలు వెచ్చించి సమగ్ర మౌలిక సదుపాయాలను సమకూర్చడం ద్వారా అన్ని విధాలుగా దానిని అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇదొక మంచి విరామ ప్రదేశంగా, ఆహ్లాదకర వాతావరణంలో ఆస్వాదించడానికి అనువైన కేంద్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పాల్గొన్నారు.

# కొందుర్గులో ప్రోటోకాల్ పే చర్చ

### గ్రామ సర్పంచ్ లేకుండానే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**కొందుర్గు (జనంసాక్షి) :** కొందుర్గు గ్రామ పంచాయతీ పరిధిలో లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం స్థానిక సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ ఉనికి లేకుండానే జరగడం వివాదానికి దారితీసింది. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ ను పక్కనపెట్టి ఏఎంసీ (ఉావీజ) చైర్మన్ సులోచన కృష్ణారెడ్డితో కలిసి గృహప్రవేశాలు చేయించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామస్థాయిలో జరిగే అధికారిక కార్యక్రమాలకు స్థానిక సర్పంచ్ అధ్యక్షత వహించాల్సి ఉంటుంది. అయితే, ఇక్కడ సర్పంచ్‌ను పక్కనపెట్టి కేవలం అధికార పార్టీ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడంపై 'ప్రోటోకాల్' ఉల్లంఘన జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. పంచాయతీ



కార్యదర్శి నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని, కావాలనే సర్పంచ్‌ను అవమానించారని గ్రామస్థులు మరియు సర్పంచ్ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగుతోంది. ఈ క్రమంలోనే కొందుర్గులో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ/గృహప్రవేశాల అంశం వివాదాస్పదంగా మారింది.

# వ్యక్తి అదృశ్యం

**హయత్ నగర్ ఏప్రిల్ 02 (జనంసాక్షి):** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివగంగ కాలనీలో నివాసం ఉంటున్న బొమ్మ తోటి హనుమంతరావు, తాపీ మేస్త్రి, ఇంటి నిర్మాణ పనులలో లేబర్ గా పనిచేయుటకు తూర్పుగోదావరి జిల్లా, పెద్దపూడి మండలం, సంపర గ్రామానికి చెందిన నాగిరెడ్డి సత్యనారాయణ, వయస్సు 58 ను, మార్చి 31వ తేదీన హయత్ నగర్ తీసుకువచ్చాడు, తాను ఉంటున్న నివాసం నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదని హనుమంతరావు ఫిర్యాదు చేశారు. అతనికి చదువు రాదని, మొబైల్ ఫోన్ లేదని, హనుమంతరావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేశామని హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు.



## బీసీ లంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి లెక్కలేదు

- చిన్న, మధ్యతరహా, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటులో బీసీలను విస్మరించిన ప్రభుత్వం
- ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వేషన్ ఇచ్చి బీసీలను విస్మరిస్తారా
- బీసీ మంత్రులు మౌనం దాల్చడం సిగ్గుచేటు
- తక్షణమే జీవో నెంబర్ 6 ను సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి
- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

**ముషీరాబాద్, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అన్ని రంగాల్లో తొక్కి పెడుతుందని, బీసీలు అభివృద్ధి చెందకుండా అడుగడుగునా అడ్డుకుంటుందని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న మధ్యతరహా సూక్ష్మ పరిశ్రమల కేటాయింపు లలో ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 శాతం, జనరల్ మహిళలకు 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో నెంబర్ 6 ను విడుదల చేసిందని, ఈ జీవోలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు ఒక్క శాతం కూడా రిజర్వేషన్లు కల్పించకుండా బీసీలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. చిన్న మధ్యతరహా సూక్ష్మ పరిశ్రమలకు బీసీ కులవృత్తులకు దగ్గర సంబంధం ఉంటుందని, రిజర్వేషన్లు కనుక పెడితే పరిశ్రమల కేటాయింపులలో బీసీలకే మొదటగా రిజర్వేషన్లు పెట్టాల్సి ఉండగా దీనికి విరుద్ధంగా బీసీ రిజర్వేషన్ కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు జీవన అన్యాయం చేసిందని మండిపడ్డారు. రిజర్వేషన్లు కల్పించిన ప్రతి రంగంలో ఎస్సీ, ఎస్టీ మహిళలతో పాటు బీసీలకు రిజర్వేషన్లు ఉన్నాయని, చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో మాత్రమే బీసీ రిజర్వేషన్లు ఎందుకు పెట్టలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తున్నా, ప్రభుత్వంలో ఉన్న బిసి మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు నోరు విప్పకపోవడం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురాకపోవడం సిగ్గుచేటన్నారు. బీసీ లపై బీసీ మంత్రులకు బీసీ ఎమ్మెల్యే ఎంపీలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి జీవో నెంబర్ 6 ను సవరించి బీసీలకు కూడా 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయంపై రెండు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ ప్రకటించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.



# బస్సు భవన్ బచావో

### టిజిఎస్ ఆర్టిసి జెఏసి పిలుపు

**ముషీరాబాద్, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం బస్సు భవన్ కు చెందిన బి బ్లాక్ కార్యాలయం ను జిఎస్టి శాఖ, ఇన్కమ్ టాక్స్ శాఖల వారికి ఏకపక్షంగా కేటాయించి ఉత్తర్వులు జారీ చేసిందని, గురువారం ఇన్కమ్ టాక్స్, జిఎస్టి శాఖ అధికారులు ఏ బ్లాక్ గేటుకు ఉన్న తాళాలు పగలగొట్టి కార్యాలయం ఆక్రమించుకున్నారని, ఈ చర్యలను టీజీఎస్ ఆర్టిసి జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం బాగ్లింగంపల్లిలోని కార్యాలయంలో జేఏసీ నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మౌలాన, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి యాదగిరి లు మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్ భవన్ కార్యాలయంలో నీ ఏ బ్లాక్ ను కాళీ చేయాలని ఆర్టీసీ జేఏసీ డిమాండ్ చేసింది. ఆర్టీసీ సంస్థకు చెందిన ఆస్తులను కొల్లగొట్టాలనే ఆలోచనతో, ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే, సంస్థలో ఒక్కొక్కటిగా ఆస్తుల అన్యాక్రాంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనికి నిరసనగా ఏప్రిల్ 7 న బస్ భవన్ బచావో కార్యక్రమానికి జేఏసీ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని కార్మిక సంఘాలకు చెందిన నాయకులు కార్మికులు తమతమ విభేదాలు వదిలి, భవన్ బచావో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదే రోజు కార్యక్రమానికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని డిపో లలో గేటు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు పెద్ద ఎత్తున నిర్వహించాలని కోరారు. ఆర్టీసీ సంస్థ తరపున బస్సు భవనం నిర్మించుకొని



అందులో దశాబ్ద కాలం పాటు ఉమ్మడి రాష్ట్రంతో పాటుగా సంస్థకు సంబంధించిన కార్యక్రమాలు కొనసాగిస్తుందని, రెండు బ్లాకులు గా విభజించి ఏ బ్లాక్ ను ఆంధ్ర ప్రదేశ్ ఆర్టీసీకి, వి బ్లాక్ ను తెలంగాణ ఆర్టీసీకి కేటాయించిందని చెప్పారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా ప్రభుత్వం బస్ భవన్ కు చెందిన బి బ్లాకు కార్యాలయము ను జిఎస్టి శాఖ, ఇన్కమ్ టాక్స్ శాఖ వాళ్లకు కేటాయించడం, ఉత్తర్వులు జారీ చేయడం అందులో భాగంగా ఆ శాఖ అధికారులు ఏ బ్లాక్ గేటుకు తాళాలు పగలగొట్టి కార్యాలయాన్ని ఆక్రమించుకున్నారని అన్నారు. షెడ్యూల్ 9 లో ఉన్నటువంటి ఉమ్మడి ఆస్తుల పంపకాలు నేటి వరకు పూర్తి కానప్పటికీ, విధానపరమైన నిర్ణయాలు, ఆర్టీసీ ఉమ్మడి ఆస్తులపై జరిగినప్పటికీ కార్పొరేషన్ ఆసులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారాలు లేనప్పటికీ అధికార బలం తో ఏకపక్షంగా ఆర్టీసీ కార్యాలయం స్వాధీన పరుచుకోవడం సమంజసం కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దు పరచాలని డిమాండ్ చేశారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సిఎస్. కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, పాఠశాలలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలన్నారు.

అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు సిఎస్ అందజేశారు. గ్రామసభ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సిఎస్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు శ్రీలత, సురేష్, వనజాత, శ్రీలక్ష్మి, లలితాదేవి, తాహసిల్దార్, ఎంపీడీవో, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొందుర్గులో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభ

**కొందుర్గు, ఏప్రిల్ 2 (జనం సాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు.

కొందుర్గు గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ అధ్యక్షత వహించగా, ప్రత్యేక అధికారి రియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు ఈ ప్రణాళిక ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి విభాగం సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ప్రత్యేక అధికారి రియాజ్ మాట్లాడుతూ, ప్రజా పాలన లక్ష్యాలను వివరిస్తూ గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్య, వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యా, వైద్య, పంచాయతీరాజ్, అంగన్‌వాడీ తదితర శాఖల అధికారులు పాల్గొన్న ఈ సభలో పథకాల అమలు తీరుపై చర్చించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి వాటిని సత్వరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సభలో గ్రామస్తులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 6 పడకల నుంచి 30 పడకలకు పెంచాలని, ఆరోగ్య ఉపకేంద్ర భవనం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపులో రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన పేదలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా హరితహారం కార్యక్రమం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం, మండల కేంద్రంలో అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లు 10 శాతం ఓపెన్ స్పేస్ ఇవ్వకుండా పనులు చేపట్టడం వంటి సమస్యలను లేవనెత్తారు.

ముఖ్యంగా స్వస్తిక్ స్టీల్, దివ్య శక్తి పేపర్ మిల్, బ్యాటరీ కంపెనీల నుంచి వెలువడుతున్న కలుషిత నీరు సాగు భూములను నాశనం చేస్తోందని, పశువులు చనిపోతున్నాయని రైతులు కన్నీరు కార్చారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను పిలిపించి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వశక్తితోనే యువత విజయ శిఖరాలు అధిరోహించాలి

ప్లాంట్‌ను వారు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం సమాజానికి మంచి సంకేతమని అభిప్రాయపడ్డారు.ప్రజలకు తక్కువ ధరకు శుద్ధమైన తాగునీరు అందించడమే కాకుండా, వికలాంగులు మరియు గర్భిణీ స్త్రీలకు సగం ధరకు నీటిని అందిస్తానని ప్రకటించిన ప్లాంట్ నిర్వాహకుడు వెంకటేష్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, శ్రీమాన్, గుండె గిరి, సురేందర్, రమేష్ గౌడ్, నర్సింహా, కొన్నే శ్రీనివాస్, శాగ రాజ్ కుమార్,తూటి శ్రీనివాస్, పందిరి శ్రీనివాస్, శివ, స్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**బొంరాస్ పేట, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వము గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ పై నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 35 గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల్లో ప్రభుత్వము గత రెండున్నర సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు చదివి వినిపించారు.అంతకుముందు సభలో జయ జయహే తెలంగాణ అనే రాష్ట్ర గీతాన్ని ఆలపించి సభను ప్రారంభించారు.అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు.మండల వ్యాప్తంగా గ్రామసభలు ఒకేరోజు ఉండడంతో ఆయా శాఖల అధికారులు ఒకే చోట హాజరయ్యారు.ఏర్పుమళ్ళ గ్రామంలో సర్పంచ్ బందెయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడన్నారు.ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా

## బంటు నరేష్ ముదిరాజ్ నియామకం

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (జనం సాక్షి) :**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బంటు నరేష్ ముదిరాజ్ నియమితులయ్యారు.ఈ మేరకు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నరేష్ ను నియమిస్తూ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలని అయన సూచించారు.బంటు నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా,కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రస్తుతం వరకు సేవలందించానన్నారు.తన సేవలను గుర్తించి ఇంతటి గొప్ప పదవి అప్పజెప్పడం ఎంతో సంతోషంగా ఉందని తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు.తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, మల్కాజిగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండి శ్యామ్ గౌడ్,తోపాటు అగ్రనేతలకు,కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ ప్రజల సహకారంతో అబివృద్ధికి కృషి

### దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు

**తాండూరు ఎప్రిల్ 2(జనంసాక్షి) :** గ్రామ ప్రజల సహకారంతో అబివృద్ధికి కృషి చేస్తామని దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు పేర్కొన్నారు. గురువారం యాలాల మండలం దేవనూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు ఆద్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు మాట్లాడుతూ పార్టీ లకు అతిథంగా గ్రామాన్ని అన్నివిదాలుగా అబివృద్ధి పరుచుకుందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని వెల్లడించారు. తనను ఆదరించి ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో ప్రజల భరోసా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు వారి అవసరాలను తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు స్వయంగా గ్రామాలకు వస్తున్నారని ఆయన అన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు మహాలక్ష్మి పథకంలో మా అక్కా చెల్లెళ్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, ఇప్పటివరకు మహిళలు పది వేల కోట్ల రూపాయల ప్రయాణాలు చేశారని స్పీకర్ వివరించారు. 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో పేదల ఇళ్లకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది నుంచి రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు భరోసా ఉండాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. బడికి వెళ్లే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, ఆకలితో ఉండొద్దనే ఉద్దేశంతో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉదయం అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం అందిస్తున్నట్లు వెల్లడించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థుడు కాబట్టి గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చుతూ ఎన్నికల హామీలను కూడా అమలు చేస్తున్నామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఇప్పటికే రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు ఇచ్చామని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, స్వంత స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని వివరించారు. డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి ప్రైవేటు రంగంలో 15 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు లేకపోతే తులం బంగారం వచ్చేది, మా అక్కా చెల్లెళ్లకు నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవి, పెన్షన్లు పెంచేవని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళలకు 2,500 రూపాయలు ఇవ్వకపోతే ఓట్లు అడగమని, త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.

అమ్రాది కలాన్ గ్రామంలో విలేజ్ ల్యాండ్ రీసర్వేను (భూముల సర్వే) ప్రారంభించిన స్పీకర్ మాట్లాడుతూ నిజాం నవాబుల కాలంలో భూముల సర్వే జరిగిందని, తొంబై ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతతో భూముల రీసర్వే జరుగుతోందని తెలిపారు. ప్రతి సర్వే నంబర్‌కు మ్యాప్ ఇస్తామని, ఇదంతా ప్రజల ముందే, వారి అనుమతితోనే జరుగుతుందని, సమీకృత భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తామని వివరించారు. స్మార్ట్‌ఫోన్ ద్వారా ఎక్కడి నుంచైనా భూమి వివరాలు, సరిహద్దులు చూడవచ్చని, భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, గ్రామాల్లో భూమి పంచాయతీలు, గొడవలు ఉండవని ఆయన అన్నారు. లోటుపాట్లు లేకుండా భూ యజమానుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని అధికారులు సక్రమంగా సర్వే చేయాలని, గ్రామస్తులు అందరూ సహకరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని, రెండవ విడతలో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగు నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, అవసరమైన చోట బోర్లు వేయించడం, కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబర్ ప్రవేశపెట్టడం జరిగిందని వెల్లడించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. భూ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఆర్‌డీఓ వాసుచంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం, తహసీల్దార్ రవీందర్, ఇంచార్జ్ ఎంపీడీఓ రాజమల్లయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచులు వరప్రసాద్ రెడ్డి, శంకరప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు వేమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం





- ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం నింపడమే మా ప్రభుత్వ కర్తవ్యం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**తలకొండపల్లి ఆమనగల్ ఏప్రిల్ 02(జనంసాక్షి):** రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రెవిన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టి భూభారతిని అమల్లోకి తెచ్చామని రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలోని విఠాయపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి సమీకృత భూభారతి పోర్టల్ ను మంత్రి ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ..ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో 99 రోజుల ప్రజా పాలన,ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామంలో ఈరోజు గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు సర్వేనెంబర్ కు భూదార్ నెంబర్ కేటాయిస్తామని,ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి ధరణి చట్టాన్ని బంగాళాఖాతం లో కలిపి,భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున జిపిఓ లను ఏర్పాటు,సర్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రెండు దశల్లో సుమారు 6000 లైసెన్స్ సర్వేయర్లను నియమించినట్లు తెలిపారు.భూభారతి పోర్టల్ ను ఈరోజు నుంచి 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి,భూ వివాదాల పరిష్కారానికి తొలి అడుగు వేయబోతున్నట్లు వెల్లడించారు.

**మరో దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి**

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

కల్వకుర్తి నియోజకవర్గానికి రెవెన్యూ,సమాచార శాఖ,గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మరో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి మంత్రిని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకుతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ సెక్రెటరీ లోకేష్,జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి,విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు,ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి,రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యాట గీత,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ పత్యా నాయక్,తహసిల్దార్ ఖాద్రి, మున్సిపాలిటీ కమిషనర్ శంకర్,మున్సిపల్ కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,యాట నరసింహ, బిచ్చ నాయక్ జగన్,డోకూరు ప్రభాకర్ రెడ్డి,కాసు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**చౌదర్ పల్లి సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్**

**తలకొండపల్లి ఏప్రిల్ 02(జనంసాక్షి):** సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్ అన్నారు.మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన ఆనుగుంటి స్వప్న అనారోగ్యం బారిన పడి ముఖ్యమంత్రి సహాయ నిధికి సహాయం కోరగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి రూ,20 వేలు చెక్కును గురువారం స్థానిక నాయకులతో కలిసి స్వప్న తండ్రిగారైన ఆనుగుంటి మల్లయ్య కు,అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బిసా శ్రీనివాసరెడ్డి,మాజీ వార్డు సభ్యులు తూర్పు శ్రీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరిగే గోపాల్,వార్డు సభ్యులు సప్పిడి గణేష్,కాలే మహేష్,తడిసిన చంద్రశేఖర్ రెడ్డి,తడిసిన సుమతమ్మ,తూర్పు శివలక్ష్మి,దుడ్డు మల్లమ్మ, శ్రీను, అజయ్,అంజి, ఆంజనేయులు, జంగయ్య, మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మొయినాబాద్ తహసిల్దార్



**మొయినాబాద్ జనం సాక్షి :** వేసవి కాలాన్ని దృశ్య ప్రజల దాహతి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది దీని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరై మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ప్రజలు నిత్యం తిరిగే పరిసర ప్రాంతాలలో ఇలాంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ వారిని అభినందించారు. అలాగే గ్రామ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి ఇప్పటికప్పుడు సమస్యలను తీర్చుకుంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా నూతన పాలకవర్గం కష్టపడి ప్రజాలకు సేవలు అందించాలని ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించే చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, కొండకల్ల అమృతఎల్లయ్య, ఫారెస్ట్ అధికారులు, గ్రామ కార్యదర్శి శివశంకర్, జిపిఓ రాజేష్,నాయకులు శ్రీకాంత్ గౌడ్, సిద్ధార్థ రెడ్డి, శ్రీశైలం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్**

**తలకొండపల్లి ఏప్రిల్ 02(జనంసాక్షి):** గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్ అన్నారు.గురువారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ భారతమ్మ గోపాల్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వేసవి కాలంలో తలెత్తే తాగనీటి కొరత,వీధి దీపాల నిర్వహణ,అండర్ డ్రైనేజీల నిర్మాణం,అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం,గ్రామ పారిశుద్ధ్యం వంటి ప్రధాన అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భారతమ్మ గోపాల్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యం అవుతుందన్నారు.గ్రామ సభ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి తగిన పరిష్కారం చూపడం మా ప్రధాన కర్తవ్యం అని పేర్కొన్నారు.గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించగా వాటికి సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు



చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ శివ,మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు గోపాల్, మాజీ వార్డు సభ్యులు తూర్పు శ్రీను, వార్డు సభ్యులు సప్పిడీ గణేష్, కాలే మహేష్,తడిసిన చంద్రశేఖర్ రెడ్డి, తడిసిన సుమతమ్మ,తూర్పు శివలక్ష్మి,దుడ్డు మల్లమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, అంగన్వాడీ టీచర్ నిర్మల, ఆశా వర్కర్ మాధవి,బుక్ కీపర్ భాగ్యమ్మ,నాయకులు వడ్ల సత్యం, శ్రీను, అజయ్, ఆంజనేయులు, అనిల్, శ్రీకాంత్, జంగయ్య, మల్లా రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది జాజాల శ్రీను, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో రసాభాస.. హామీలపై గ్రామస్తుల ఆగ్రహం

**మొయినాబాద్, ఏప్రిల్ 2 (జనం సాక్షి):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొయినాబాద్ మండలం పరిధిలోని 19 పంచాయతీల్లో గురువారం నిర్వహించిన గ్రామ సభలు రసాభాసగా మారాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత మొట్టమొదటిసారి జరిగిన ఈ సభల్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు లేదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “నేను గెలిస్తే గ్రామానికి అంబులెన్స్ సౌకర్యం, స్వర్గపురి వాహనం, విద్యార్థులకు ఉచిత సౌకర్యాలు, ప్రతి సంవత్సరం ఇంటి టాక్సులు నేనే భరిస్తా, ఉచిత ఫిల్టర్ వాటర్” అంటూ ఇచ్చిన హామీలు గాలి మాటలుగా మిగిలిపోయాయని గ్రామస్తులు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను నిలదీశారు. గ్రామాభివృద్ధి పనులు ఎక్కడివరకు వచ్చాయో వివరాలు చెప్పాలని డిమాండ్ చేయడంతో పలు గ్రామాల్లో వాగ్వాదాలు, ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మాజీ సర్పంచుల కుటుంబ సభ్యులు, ముఖ్యంగా వారి కొడుకులు గ్రామ వ్యవహారాల్లో జోక్యం చేసుకొని పెత్తనం సాగిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఖర్చు చేసిన డబ్బులను తిరిగి వసూలు చేసేందుకు కొన్ని గ్రామాల్లో గ్రామకంఠ స్థలాలను కబ్జా చేసి అమ్ముకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. ఈ పరిణామాలతో గ్రామ సభలు అభివృద్ధి చర్చల కంటే ఆరోపణలు, ప్రతియారోపణల వేదికగా మారుతున్నాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన వేదికలు వివాదాలకు కేంద్రమవ్వడం విశేషం. ఉన్నతాధికారులు దృష్టి సారించి పారదర్శకంగా గ్రామ పాలన సాగేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామకంఠ స్థలాల కబ్జాలపై సమగ్ర విచారణ జరిపించి బాధితులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వైభవంగా శ్రీ సీతారామ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ముగింపు వేడుకలు

**శామీర్ పేట, ఏప్రిల్ 2(జనం సాక్షి) :** శామీర్‌పేట్ డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి.ఈ ఉత్సవాలు ఈవో వీరేశం పర్యవేక్షణలో,దాతల సహకారంతో విజయవంతంగా సాగాయి.మార్చి 23న అర్చకులు కందాళ సీతారామాచార్యుల పలువురు దాతల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ హోమాలు,ప్రత్యేక సేవలు, కోలాటం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం రోజు తెల్లవారు జామున స్వామివారి రథోత్సవం, చక్రతీర్థం, పూర్ణాహుతి,దోపుసేవ, శ్రీ పుష్పయాగం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలికారు.ఈ కార్యక్రమా నికి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి,దేవస్థానం మాజీ చైర్మన్లు దాసరి గోపాల్ రెడ్డి,పేండం లక్ష్మీనారాయణ, పన్నాల వీరారెడ్డి,పన్నాల సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ వలందాసు సునీత లక్ష్మి, జాతీయ కళామండలి అధ్యక్షుడు యన్ వై అశోక్, మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి,మద్దుల శ్రీనివాస్ రెడ్డి,మామిడిపల్లి మధుసూదన్ రావు, బర్రెంకబావి కిషోర్ సాయిరెడ్డి,బర్రెంకబావి విష్ణువర్ధన్,పిన్నింటి ధర్మారెడ్డి,వలందాసు మురళి గౌడ్, మిర్యాలకర్ సాయి కుమార్, పన్నాల బాల్ రెడ్డి,పెద్ది కొండల్ రెడ్డి,బెబండి జంగారెడ్డి,పీసరి



నవపాల్ రెడ్డి,తిరుపతి శంకర్ గౌడ్,డాక్టర్ సింగం రామరావు,పట్నం నర్సింహారెడ్డి, పోద్దుటూరి వెంకట నారాయణ రెడ్డి,పిన్నింటి సుధాకర్ రెడ్డి,మోటె బాలయ్య,బర్ల అనంతరెడ్డి,కట్ట రాంరెడ్డి,బక్కోళ్ల శ్రీనివాస్, బర్రెంకబావి పట్టాభి రెడ్డి, పట్నం రాంరెడ్డి,పొట్లచెరువు నాగులు, పన్నాల నితిన్ రెడ్డి,పన్నాల శ్రీపాల్ రెడ్డి,బర్ల నరేందర్ రెడ్డి,కుకూనూర్ వినోద్, రంగప్పగారి నాగరాజ్ గౌడ్,నేమూరి రాంచందర్ గౌడ్,దండోత్కర్ రాజ్ మోహన్,అల్లే గంగాధర్,ఆకుల ఉమాపతి తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ మరియు వారి మిత్రబృందం భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. యన్ వై గిరి బృందం మరియు మహిళా కళాకారులు పాటలు, కోలాటం కార్యక్రమాలతో భక్తులను అలరించారు. ఈ కార్యక్రమాలలో మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ధర్మకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.